నీలగిరి వార్త
మన కోసం మన వార్త

# మహిళలకు తమిళ సీఎం విజయ్ వరాలు

- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ప్రకటన
- ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత బస్సు సౌకర్యం

చెన్నై,ఆగస్ట్24నీలగిరి వార్త



తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



# అమెరికా యుద్ధాన్ని కొనసాగిస్తే అంతే సంగతులు

- ఒక్కచుక్క చమురును కూడా సరఫారా కానివ్వం
- ఇరాన్ మరోమారు ఘాటు హెచ్చరికలు

న్యూఢిల్లీ,ఆగస్ట్24నీలగిరి వార్త

అమెరికా తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది.

...మిగతా 2 లో...



## అమెరికా టూర్ రద్దును

# ఊరికే వదలబోం...

- తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర
- గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారం
- పార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది
- నన్ను అడ్డుకున్నా.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ మండిపాటు

హైదరాబాద్,ఆగస్ట్24నీలగిరి వార్త

: పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిం దని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. అయితే అందుకు విరుద్ధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చిన తరవాత సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని..

...మిగతా 2 లో...

# కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన

- పార్టీలో ఎవరైనా నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం
- సీఎంపై కుమార్తె వ్యాఖ్యలతో కొండా సురేఖకు షోకాజ్ నోటీసు
- కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమంటూ మంత్రి ఇచ్చిన వివరణ



తెలంగాణ మంత్రి కొండా సురేఖకు పార్టీ క్రమశిక్షణా సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసిన ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై తాను బహిరంగంగా వ్యాఖ్యానించబోనని, క్రమశిక్షణా సంఘమే దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.ఇటీవల వరంగల్ జిల్లా గీసుగొండలో నిర్వహించిన మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలో ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న టీపీసీసీ క్రమశిక్షణా సంఘం, వివరణ కోరుతూ మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

...మిగతా 2 లో...



## కాంగ్రెస్ పెద్దలు తీసుకునే నిర్ణయం కోసం

# వేచిచూస్తున్నాం...

- కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో కొండా సుష్మిత వ్యవహారం
- సోషల్ మీడియాతో బతికేస్తున్న కెటిఆర్
- మెదక్‌లో కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్



మెదక్,ఆగస్ట్24నీలగిరి వార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్‌ను ఏఐసిసికి అందజేశామని..

...మిగతా 2 లో...

# తెలంగాణలో పాలిటెక్నిక్ కాలేజీల బంద్

- జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళన
- రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్‌కు పిలుపు
- జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్త పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది.పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, ఈ నిర్ణయం ద్వారా వాటిని ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.ఈ నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశం పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా రేపు చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులకు పిలుపునిచ్చింది.

# రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ

- అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు కాక్రోచ్ జనతా పార్టీ లేఖ
- విద్యను అత్యవసర ప్రాధాన్యత అంశంగా చూడాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ పాఠశాలలపై రాష్ట్రాల వారీగా సమగ్ర డేటా కోరిన సీజేపీ
- విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడమే లక్ష్యమని వెల్లడి



దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యంగా 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) సంస్థ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా ఆ సంస్థ ప్రతినిధి అభిజీత్ దీప్కే, అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు లేఖలు రాశారు. విద్యను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠ శాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, విద్యా ర్థుల ప్రవే శాలు, ఉపాధ్యాయ ఖాళీలు వంటి కీలక అంశా లకు సంబంధించి రాష్ట్రాల వారీగా సమగ్రమైన, పారదర్శకమైన గణాంకాలను అందజేయాలని అభిజీత్ దీప్కే కోరారు.

...మిగతా 2 లో...

# హెచ్ఎండిఏ కమిషనర్‌తో రఘు నందన్ రావు భేటీ



హైదరాబాద్,ఆగస్ట్24నీలగిరి వార్త

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలపై హెచ్ఎండీఏ కమిషనర్, మెట్రో రైల్వే మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి చర్చించినట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగి ంపు అంశంపై చర్చిం చడం జరిగింది. పటాన్‌చెరు ఎగ్జిట్-3 నుంచి ఎగ్జిట్ -4, సుల్తాన్‌పూర్ మధ్య పెండి ంగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణ పను లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొల్లూరు ఎగ్జిట్ -2 వద్ద పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయా లని కోరడం జరిగిందని అన్నారు.

# భరతనాట్యంలో రాణిస్తున్న వాగ్దేవి, ఐశ్వర్య ,అక్క చెల్లెలు





## సాంప్రదాయ నృత్యాలకు పెరుగుతున్న ఆదరణ

## చిన్నారుల దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించాలి

## నృత్యంలో అలరిస్తున్న విద్యార్థినిలు

## ప్రశంసలు అందుకుంటున్న చిన్నారులు

దేవరకొండ నీలగిరి వార్త

భారతీయ సంస్కృతి లో ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన భరతనాట్యం దేవతల కాలం నుండి రాజుల కాలం చెక్కు చెదరని సాంప్రదాయ నాట్యం పట్ల చిన్నతనం నుండి మక్కువ పెంచుకొని ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి పాఠశాల స్థాయిలో అనేక నృత్య పోటీలలో పాల్గొంటూనే అనేక బహుమతులను కైవసం చేసుకుంటూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు. ఈ అక్కా చెల్లెల్లు నల్గొండ జిల్లా హాలియా గ్రామానికి చెందిన రాపోలు రాము శ్రావణీల ఇద్దరు కుమార్తెలు రాపోలు వాగ్దేవి,( ఆకాంక్ష పాఠశాలలో 10 వ ,తరగతి) రాపోలు ఐశ్వర్య, (శ్రీ చైతన్య 9 వ, తరగతి) విద్యను అభ్యసిస్తున్నారు. చిన్నతనం నుండి ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు డాన్స్ మాస్టర్ దగ్గర నృత్యాన్ని నేర్పించారు. పాఠశాల లో జరిగేటువంటి వార్షికోత్సవాలు ఆగస్టు 15, జనవరి 26 తో పాటు వివిధ కార్యక్రమాలలో వీరు లేకుండా నృత్యం కార్యక్రమాలు నిర్వహించ లేదని చెప్పవచ్చు. ఎంతో నేర్పరి తో నేర్చుకున్నటువంటి భరతనాట్యం , కథక్ నృత్యాలతో సబికులను చప్పట్లతో ముంచెత్తుతున్నారు.

### చదువులో మొదటి స్థానం... నృత్యంలో సైతం బహుమతులు

చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రథమ శ్రేణిలో రాణిస్తూ పాఠశాలకే పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారు. శ్రీశైలం దేవస్థానం బ్రహ్మోత్సవాలలో చిన్నారులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని దేవాలయ ట్రస్ట్ ద్వారా ఆదేశాల అందడంతో చిన్నారులు ఇద్దరు సైతం శ్రీశైల దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భరతనాట్యం చేసి దేవాలయ ట్రస్ట్ అధికారులచే ప్రశంసలతోపాటు బహుమతులను అందుకున్నారు.

### ఈశ్వర పరమేశ్వర చూడరా ఇటు చూడరా

ఈశ్వర పరమేశ్వర చూడరా ఇటు చూడరా.. చిన్నారుల నృత్యం దేవాలయ భక్తులతో పాటు సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన లభించిందని యూట్యూబ్లో ప్రజా ధారణ పొందారని తెలిపారు. చక్కటి కాస్ట్యూమ్స్ తో వీరువేసిన ఆ పాట నృత్యాలకు అనేక ప్రశంసలతోపాటు చిన్నారులను దీవించారు.

### కరాటే లో ప్రావీణ్యం చిన్నారుల సొంతం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో బాలికలకు కర్ర సాము, కత్తి సాము, లాంటి విద్యలను శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడంతో చిన్నారులు ఇరువురు నెల రోజులపాటు శిక్షణకు హాజరై సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) కోసం కరాటేను కర్ర సాము తో పాటు వివిధ రకాల విద్యలను నేర్చుకొని ప్రదర్శించారు.

### బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

ఆడపిల్లలు అంటే తక్కువ కాదని చదువు తో పాటు మగ పిల్లవాళ్ళతో సమానంగా విద్య తోపాటు ఎక్కడ వ్యత్యాసాలు చూపడం లేదని తల్లిదండ్రులు అంటున్నారు ఆడపిల్లలుగా కాకుండా ఆత్మస్థైర్యం ఉన్న పిల్లలగా తీర్చిదిద్దాలని వారిని మగ పిల్లవాళ్ళతో సమానంగా చూడడం జరుగుతుందని ఇద్దరూ ఆడపిల్లలు అని ఏనాడు అనుకోలేదని పేర్కొన్నారు.

### గురువు శిక్షణలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దబడతారు

పాఠశాల లోని ఉపాధ్యాయులు గురు బోధన ద్వారానే అన్ని రంగాలలోఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దబడుతున్నారని అందుకు ఉదాహరణనే మా కుమార్తెలని సగర్వంగా చెప్తున్నామని తల్లిదండ్రులు అంటున్నారు. తమ పిల్లలకే కాకుండా పాఠశాలలోని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు బోధన అందిస్తూ విద్యార్థులలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తారని ఉపాధ్యాయులతో పాటు డాన్స్ మాస్టర్ విద్యార్థుల్లో ఉన్న కళలను గుర్తించి మంచి శిక్షణ ఇచ్చారని తద్వారా తమ కుమార్తెలు సైతం నేడు ప్రతి నృత్యంలో ఎంతో రాణిస్తున్నారని తెలిపారు.

### 'విద్యార్థినిలు రాపోలు వాగ్దేవి రాపోలు ఐశ్వర్య మనోగతం

రాపోలు వాగ్దేవి రాపోలు ఐశ్వర్యాలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాము భరతనాట్యంలో శిక్షణ పొంది నృత్యాన్ని చేస్తున్నామని తెలిపారు. తమకు చదువు ఎంతో ముఖ్యమని పాఠశాల స్థాయిలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నేలువైన గొప్ప కళ భరతనాట్యమని దానిని రాబోవు తరాలు సైతం ముందుకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో తమ తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. నేడు ఫోక్ డాన్సులు అలరిస్తున్నప్పటికీ తరతరాలుగా భవిష్యత్తు తరాలకు సైతం భరతనాట్యం లాంటి నృత్యాలకు మరణం ఉండదని చెబుతూ కళలను ప్రోత్సహించాలని అప్పుడే మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ దేశాలు కీర్తించబడతాయని చిన్నారుల మాటల్లో తెలిపారు.

# సూర్య తండాలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తుల సహకారంతో విరాళం

## 50వేల రూపాయల ఆర్థిక విరాళాన్ని దేవరకొండ సీఐ కి అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

సీసీ కెమెరాల ఏర్పాటు తండాల నుండి మొదలుకొని పట్టణాల వరకు ఏర్పాటు చేసుకునే సీసీ కెమెరాలు నేర పరిశోధనలో అత్యంత భద్రత ఉంటుందని దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యా తండా సర్పంచ్ నేనావత్ కవిత లచ్చిరాం సహకారంతో గ్రామస్తుల నుండి సేకరించిన 50 వేల రూపాయల విరాళాన్ని దేవరకొండ సీఐ కి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ నేర పరిశోధనలో సీసీ కెమెరాలు ఎంతో దోహద పడతాయని అందుకే తమ గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించి సేకరించిన విరాళాలని అందించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి తాండాలలో గ్రామపంచాయతీ కార్యాలయానికి అనుసంధానంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు . పోలీస్ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోర్ర రవి నాయక్,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 15 రోజులుగా వెలగని విద్యుత్ దీపాలు.. ప్రమాదాలకు నిలయంగా సర్వీస్ రోడ్డు

## ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు అందజేసిన సామాజిక కార్యకర్త మారువాడ ఆంజనేయ శర్మ

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 24

మునగాల:మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై గ్రామానికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు గత 15 రోజులుగా వెలగకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో సర్వీస్ రోడ్డుపై చీకట్లు అలుముకోవడంతో వాహనదారులకు రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి.ఇప్పటికే పలుచోట్ల వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ దీపాలు పనిచేయకపోవడంపై పలుమార్లు సంబంధిత నేషనల్ హైవే 65అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో చీకటి కారణంగా మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈసమస్యపై సామాజిక కార్యకర్త మరువాడ ఆంజనేయ శర్మ సోమవారం ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు సమర్పించారు.నేషనల్ హైవే 65అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ దీపాలను పునరుద్ధరించడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,ప్రమాదాల నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బిక్షపతికి రూ.4 లక్షల ఎల్ఓసీ చెక్కు..!

డిండి దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలం సింగరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు చెందిన వద్య బిక్షపతి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బిక్షపతి వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పందించి, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సహకరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రూ.4 లక్షల విలువైన ఎల్ఓసి చెక్కును బిక్షపతి కుటుంబ సభ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తన వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారాన్ని ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలు అభినందిస్తున్నారని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాలి శీను నాయక్ ఉపసర్పంచ్ నక్క వెంకటయ్య యాదవ్ మాజీ సర్పంచ్ జంతుక వెంకటయ్య ఎలిమినేటి బాలయ్య గుండ్లపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



# బుల్లెట్ ట్రైన్ హైదరాబాద్ సూర్యాపేట నుండి కోదాడ మీదగా విజయవాడకు నడపాలి

## బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్...

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 24



మునగాల:బుల్లెట్ ట్రైన్ను హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి సూర్యాపేట మీదుగా కోదాడ నుండి విజయవాడకు నడపాలని బీసీ విద్యార్థిసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈసందర్భంగా ఆయన సోమవారం మునగాలలో మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లా కేంద్రం కోదాడ మూడు జిల్లాలకు సరిహద్దుగా ఉన్నాయని ఇక్కడినుండి బుల్లెట్ ట్రైన్ నడిపితే ఎంతోమంది ప్రయాణికులకు బాసటగా ఉంటుందని అన్నారు విద్యా వ్యాపార తదితర రంగాలలో కోదాడ సూర్యాపేట అభివృద్ధి చెందుతాయని ఎంతోమంది హైదరాబాద్ విజయవాడకు వెళ్లాలంటే గంటల తరబడి ఆలస్యం అవుతుందని బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు చాలా సులువుగా గమ్యస్థానాన్ని చేరుకోవచ్చని అన్నారు ఈ బుల్లెట్ ట్రైన్ కోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

# డిప్యూటేషన్‌పై తల్లిదండ్రుల నిరసన

## ఉపాధ్యాయుడిని తిరిగి పంపాలని కలెక్టర్‌కు వినతి

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 24:



గట్టుపల్ మండలంలోని అంతంపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎ. శేఖర్‌ను శేరిగూడెం పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.అంతంపేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరని, ఈ పరిస్థితుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో ఒకరిని డిప్యూటేషన్‌పై పంపడం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడి సహకారంతో ఎంఈవో డిప్యూటేషన్ ఇచ్చారని ఆరోపించారు. ఈ విషయంపై వివరణ కోరేందుకు వెళ్లిన తమతో ఎంఈవో దురుసుగా ప్రవర్తించారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని శేఖర్‌ను వెంటనే అంతంపేట పాఠశాలకు తిరిగి పంపించాలని కోరారు. డిప్యూటేషన్ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని విచారణకు ఆదేశించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. త్వరలో అధికారులు విచారణ చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో ఎం. ఆనంద్, వి. అశోక్, ఎల్. ఇస్తారి, డి. మల్లేష్, ఎం. రాజు, ఈ. కృష్ణ, ఎం. వెంకటయ్య, టి. కోటప్ప, జే. జంగయ్య, ఏ. బిక్షపతి, ఎం. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ.

## పేద విద్యార్థులకు అండగా స్వర్ణభారతి ట్రస్ట్.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 24

మునగాల:పుస్తకదానం మహాదానమని కోదాడ ప్రాథమిక పాఠశాల హరిజనవాడ ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్త ఆగిరు మధు పుట్టినరోజును పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యకు చేయూతనందిస్తున్న స్వర్ణభారతి ట్రస్ట్ సేవలను కొనియాడారు. సుమారు రూ.3,000 విలువగల నోట్‌బుక్స్, స్టేషనరీ అందజేయడం అభినందనీయమన్నారు.
ఈకార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ జనరల్ చారగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ట్రస్ట్ కోఆర్డినేటర్ వెంపటి వెంకటరమణ , దేవరశెట్టి శంకర్రావు, ట్రస్ట్ పి అర్ ఐ చీదేళ్ల హనుమంతరావు,, గరినే శ్రీనివాసరావు, చిట్టిప్రోలు నారాయణ,స్వర్ణ భారతి స్వయంసేవ సభ్యులు చల్లా అశోక్,ఎర్ర శ్రీనివాసరావు, బెలీదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే కార్యాలయాన్ని సందర్శించిన చండీగఢ్ ప్రెస్ క్లబ్ బృందం

**హైదరాబాద్ నీలగిరి వార్త ఆగస్టు 24:**

చండీగఢ్ ప్రెస్ క్లబ్ ఆఫీస్ బేరర్ల బృందం సోమవారం బషీర్ బాగ్ లోని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టీయూడబ్ల్యూజే) కార్యాలయాన్ని సందర్శించింది. చండీగఢ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుగ్గల్ నేతృత్వంలోని జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయు మాజీ అధ్యక్షుడుకే శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను శ్రీనివాస్ రెడ్డి వారికి వివరించారు. అలాగే జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం యూనియన్ చేస్తున్న కృషిని వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా యూనియన్ కార్యకలాపాల పనితీరును వారికి వివరించారు. టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల వివరాలను తెలుసుకొని చండీగఢ్ జర్నలిస్టుల బృందం ప్రశంసించింది. వృత్తిపరంగా నిబద్ధత కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని అభినందించింది. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి వెంట ఉన్నారు.



# ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలకు అంబేద్కర్ భవనంకు అనుమతి ఇవ్వని

## ఎస్సీ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి

## వికారాబాద్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ చిట్టిగిద్ద కిష్టయ్య. మాదిగ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

22 తారీకు రోజున కలెక్టర్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఎస్సి వెల్ఫేర్ జైపాల్ రెడ్డి గౌరవపూర్వకంగా ఆయన ఛాంబర్ కి వెళ్లి కలువడం జరిగింది సార్ వికారాబాద్ మండల ఎమ్మార్పీఎస్, కమిటీ ఎన్నిక ఉంది కాబట్టి అదివారం రోజున అంబెడ్కర్ భవనం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పరాణి మాదిగ మండలఇంచార్జి కిష్టయ్య మాదిగ సుధాకర్ మాదిగ వెళ్లి అడగడం జరిగింది అయన సానుకూలంగా స్పందించి అంబెడ్కర్ భవనం ఇస్తాను అని చెప్పడం జరిగింది ఆదివారం రోజున ఫోన్ చేస్తే లెటర్ ఇవ్వండి అలాగైతే ఇస్తాను అని చెప్పడం జరిగింది లెటర్ రాసి ఫోన్ లో పెట్టండి అని చెప్పడం జరిగింది చెప్పడం లెటర్ రాసి ఫోన్ లో పెట్టండి అన్నారు పెట్టినంక మాకు రిప్లై ఇవ్వలేదు మాకు అన్యాయం జరిగింది అని ఈ రోజు కలెక్టర్,ఎస్సి వెల్ఫేర్ జైపాల్ రెడ్డి. మీద చట్టపరమైనచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి లెటర్ ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు పుష్పరాణి మాదిగ ఎమ్మార్పియస్ మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ మహిళా ఇంచార్జి సునీత ఎమ్మెస్పి మండల అధ్యక్షులు యాదగిరి మాదిగ ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాదిగ సలహాదారు రాంచెంద్రయ్య పాల్గొన్నారు



# అంజయ్య నగర్ భవన నిర్మాణ ప్రమాదంపై తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం

## రంగారెడ్డి జిల్లా య్నూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మన్నె నరేందర్ ముదిరాజ్..

**మాదాపూర్ నీలగిరి వార్త.**



మాదాపూర్ అంజయ్య నగర్ లో కేవలం 50 గజాల స్థలంలో ఏకంగా 7 అంతస్తుల నిర్మాణం చేపట్టడం, సంబంధిత అధికారులు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహించడం అత్యంత ఆందోళనకరం అని ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? అక్రమ, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదాన్ని నివారించే అవకాశం ఉండేది.మృతిచెందిన వారి పట్ల సానుభూతితో పాటు, ఈ ఘటనకు దారితీసిన అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని ఇకపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలను కఠినంగా అమలు చేసి, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి అని రంగారెడ్డి జిల్లా య్నూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మన్నె నరేందర్ ముదిరాజ్ అన్నారు. ప్రజల ప్రాణాల కంటే ఏ నిర్మాణమూ, ఏ అనుమతీ, ఏ ఒత్తిడీ ముఖ్యం కాదు అని కాసుల కి దాసోహం అయి పట్టుతప్పుతున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల పై నిఘా వర్గాలు దృష్టి సారించి అక్రమ భవన నిర్మాణ దారులను కట్టడి చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా మొరిగేషన్ వేలు నియామకం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 227-- శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా మొరిగేషన్ వేలు నియమితులయ్యారు.తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్రియాశీల కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు వేలు సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా నియమితులైన ముద్దగని వేలు పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టీఆర్ఎస్ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆకాంక్షించారు.



# మల్కాజిగిరి--మౌలాలి సర్కిల్ సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**మల్కాజిగిరి (నీలగిరి వార్త):**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సంఘం మల్కాజిగిరి--మౌలాలి సర్కిల్ నూతన కార్యవర్గ ఎన్నికలు నేరేడుమెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఎన్నికల అధికారి సమక్షంలో, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తయి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.?ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింగరావు మాట్లాడుతూ... వయోవృద్ధులకు అందవలసిన పథకాలు, సంక్షేమ నిధులు నేరుగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి మరియు వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**నూతన కార్యవర్గ వివరాలు:**

అధ్యక్షుడు: భానుమూర్తి

ఉపాధ్యక్షులు: కే. విజయ్ కుమార్, బి. అశోక్

ప్రధాన కార్యదర్శి: ఎల్. కిష్టయ్య

జాయింట్ సెక్రెటరీ: జి. శ్రీనివాస్

ఆర్గనైజర్: కే. బాలస్వామి

కోశాధికారి: జి.వి.ఎస్. సత్యనారాయణ

ఈసీ సభ్యులు: ఆర్.వి. సూరిబాబు, ఏ. మహేశ్వరరావు, పి. రాములు గౌడ్, బి. ఈశ్వర్ గౌడ్, వి.టి. కృష్ణ




# ఈద్, " మిలాద్ ఉన్ నబి " ఉత్సవాలను ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని

## గ్రామాలలో ర్యాలీలు తీయడానికి పర్మిషన్ లేదు

## మోమిన్ పెట్ సిఐ వెంకట్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముస్లిం సోదరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మోమిన్ పెట్ సిఐ వెంకట్ సూచించారు గ్రామాలలో జరిగే పండుగలో సందర్భంగా ర్యాలీలను తీయకూడదని అదేవిధంగా కులాలకు అతీతంగా ఎలాంటి దర్శనం జరగకుండా పండుగను జరుపుకోవాలని తెలిపారు గ్రామాలలో సోషల్ మీడియాలో వచ్చే మతాలను రెచ్చగొట్టే వార్తలను పుకార్లను ఎవరు నమ్మవద్దని వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు గ్రామాలలో కుల మత భేదాలు లేకుండా ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా సోదర భావంతో పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో. నవాబు పేట్ ఎస్సై గిరి, మోమిన్ పెట్ ఎస్సై భరత్ భూషణ్, మర్పల్లి ఎస్ఐ రాహు, పోలీస్ సిబ్బంది ముస్లిం సోదరులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి సిఐ వెంకట్ తెలిపారు.





# సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మరణం పార్టీకి రైతు ఉద్యమానికి తీరని లోటు

## సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం అఖిల భారత నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఈరోజు (24.08.26) ఉదయం 3 గంటలకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. వారికి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ తెలిపారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు. వారు వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతానికి చెందిన రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన సాగునీటి వనరులు, భూ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన పోరాటయోధుడు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి వనరులపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక పత్రం సమర్పించారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరి అనేక బాధ్యతలు నిర్వర్తించారన్నారు. ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక సమస్యలపై పోరాడి పరిష్కరించిన యోధుడు ఆయన లేడు అన్న వార్త ఊహించలేకపోతున్నాం అని అన్నారు . కుత్బుల్లాపూర్ మండలంతో ఉద్యమ అనుబంధం ఉన్నది. ఐడిపిఎల్ చౌరస్తాలో విద్యుత్ పోరాట అమరవీరుల స్మారక స్థూపాన్ని మల్లారెడ్డి చేతుల మీదనే ఆవిష్కరించడం జరిగిందని తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఆయన నిరాడంబర త, నిజాయితీకి గా నిలిచారని అన్నారు ఎన్ని కష్టాలు ఎదురైనా కడవరకు కమ్యూనిస్టుగా బతికిన పోరాటయోధుడని చివరకు తన దేహాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం గాంధీ హాస్పటల్ కు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి అంజయ్య ఖలీల్ వినయ్. వజీర్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.



# పద్మానగర్ ఫేజ్--1 నీటి సమస్య కు శాశ్వతంగా పరిష్కరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలాగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్--1 కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధికారులను కోరారు.సోమవారం కాలనీని సందర్శించిన ఆయన, స్థానికులతో మాట్లాడి నీటి సరఫరా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ మాధవిని ని కలిసి సమస్యను వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం రాజేందర్ రెడ్డి, దుర్గారావుతో పాటు స్థానిక కాలనీవాసులు ముత్యాలు, శివ నాగిరెడ్డి, మోహన్ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, వేణు, సత్యం, సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డి వర్సిటీలో టాక్సిక్ ప్రీ రిలీజ్ ఘటనలో యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

## యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్

## మైసమ్మగూడ మల్లారెడ్డి వర్సిటీలో టాక్సిక్ ప్రీ రిలీజ్ ఘటనను యూఎస్ఎఫ్ఐగా తీవ్రంగా ఖండిస్తున్నాం

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

మైసమ్మగూడలోని మల్లారెడ్డి వర్సిటీలో జరిగిన టాక్సిక్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్పీకర్ స్టాండ్ కూలిపోయి పలువురు విద్యార్థులు గాయపడిన ఘటనను యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ తీవ్రంగా ఖండించారు. హీరో యష్ ను చూసేందుకు విద్యార్థులు స్పీకర్ స్టాండ్ పైకి ఎక్కడంతో ఒక్కసారిగా అది కూలిపోవడంతో పలువురు విద్యార్థులు గాయపడి అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించడం బాధాకరం అని అన్నారు.వర్సిటీలో ఇలాంటి సినిమా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థలను సినిమా ప్రచార కేంద్రాలుగా మార్చడం సిగ్గుచేటని అన్నారు.విద్యాసంస్థల్లో భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా ఈవెంట్లు నిర్వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కొవ్వూరు మండలానికి చెందిన 12 మంది, కొవ్వూరు పట్టణానికి చెందిన 2 ఇద్దరికీ కలిపి మొత్తం 14 మంది లబ్ధిదారులకు రూ. 7,11,621/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ పట్టణ అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఏఎంసీ డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ కొప్పాక విజయ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళం శ్రీనివాస్ పెరుగు శివ పోలిశెట్టి శివ కూటమి నాయకులు పాల్గొన్నారు



# కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన డీఆర్ఎం

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : విజయవాడ డివిజన్ డీఆర్ఎం మోహిత్ సోనాకియా సోమవారం కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పుష్కరాల నేపథ్యంలో స్టేషన్‌లో కొనసాగుతున్న పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు మరియు ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కొవ్వూరు స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికుల హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ నంబూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో కోవిడ్‌కు ముందు నిలిపివేసిన అన్ని రైల్వే హాల్ట్‌లను పునరుద్ధరించాలని కోరుతూ డీఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు. ట్రైన్ హాల్టులు లేకపోవడం వల్ల కొవ్వూరు డివిజన్ మరియు ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందిని ఆయన వివరించారు. అలాగే రైల్వే పరిరక్షణ సమితి నాయకులు విల్సన్ బాబు, మోహన్ రావు ఆధ్వర్యంలో మరో వినతిపత్రం సమర్పించారు. స్పందించిన డీఆర్ఎం, విశాఖ–విజయవాడ రైల్వే ట్రాక్ పరిధిలో రైళ్ల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా హాల్ట్‌ల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని, ఆ ప్రక్రియ ప్రస్తుతం పరిశీలనలో ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బందితో పాటు ప్రయాణికుల హక్కుల పోరాట కమిటీ కార్యనిర్వాహక సభ్యులు కన్నెగంటి సాంబయ్య, పెదపాటి గురునాథ్, పి. నాగేశ్వరరావు, రైల్వే పరిరక్షణ సమితి నాయకులు విల్సన్ రాజు, శ్రీనివాస్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.





# కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు ధర్నా

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కళాశాల గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలకు ఐదు ఎకరాల స్థలంలో సొంత భవన సముదాయం నిర్మించాలని, ఇందుకు అవసరమైన పది కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్, లైబ్రేరియన్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. విద్యార్థినులకు ప్రత్యేక వాష్‌రూమ్‌లు, హాస్టల్ మరియు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌లను ఆధునికీకరించి పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# 27 నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి 355 వ ఆరాధన మహోత్సవాలు.

**మంత్రాలయం, ఆగస్టు 24 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 355 వ ఆరాధన మహోత్సవాలను ముమ్మరంగా ఏర్పాట్లు చేసినట్లు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు తెలిపారు.ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఆగస్టు 27న ధ్వజారోహణ, గోపూజ, అశ్వపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.28న తెప్పోత్సవంతో పాటు వివిధ పూజలు జరుగుతాయి.29న రాఘవేంద్ర స్వామి పూర్వారాధన వేడుకలు నిర్వహించి,యోగేంద్ర కళా మండపంలో అనుగ్రహ ప్రశస్తి అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ అవార్డులను వాదింతరాచార్య, వైద్య సుబ్రహ్మణ్యంకు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.30 న మధ్యారాధన సందర్భంగా ప్రత్యేక పూజలు,మహా పంచభూతాభిషేకం, గ్రంథాల పూజలు, నిర్వహించనున్నారు.31న ఉత్తరారాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు.సాంస్కృతిక పాఠశాల నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి నవవసంతోత్సవం నిర్వహించిన అనంతరం మహారథోత్సవం చేపట్టనున్నారు. రథోత్సవం సందర్భంగా హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించనున్నట్లు శ్రీ మఠం పీఠాధిపతి తెలిపారు.సెప్టెంబర్ 1న శ్రీ రాఘవేంద్ర స్వామి శిష్యుల పూజా కార్యక్రమాలు, 2న సర్వసమర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ నిర్మాల్య విసర్జన, భక్తులకు అక్షింతల పంపిణీ, ప్రత్యేక పూజలు, మూలరామ దేవతలకు పూజలు నిర్వహించనున్నారు.ఆరాధన మహోత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఉచిత తాగునీరు, భోజనం, వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ వెండి, చెక్క, బంగారు ఊరేగింపులు నిర్వహించనున్నారు.వయోవృద్ధులు, చిన్నారులు, తల్లుల కోసం ప్రత్యేక దర్శన సేవలను ఏర్పాటు చేశారు.భక్తుల రాకపోకలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కలుదేవకుంట ఆసుపత్రి, రాయచూర్ నవోదయ ఆసుపత్రి సిబ్బందితో వైద్య సేవలు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.ఆరాధన మహోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ మఠం అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ మఠం పీఠాధిపతులు తెలిపారు.



# జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది..వొడితల ప్రణవ్..

- ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి.
- నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహారదీక్షలను విరమింపజేసిన ప్రణవ్.
- అర్హులైన ప్రతి జర్నలిస్టును ఆదుకుంటాం.

**నీలగిరి వార్త**

ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు పెద్ద పీట వేస్తున్నామని,అర్హులైన ప్రతి జర్నలిస్టును ఆదుకుంటామని వారి ఇళ్ల పట్టాలకు సంబంధించి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హామీ ఇచ్చారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రిలే నిరాహారదీక్ష స్థలిని ప్రణవ్ సందర్శించారు.అనంతరం నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహారదీక్షలను విరమింపజేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఇచ్చిన పట్టాలను మరల న్యాయపరమైన ఇబ్బందులు కలగకుండా చూస్తామని,జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,పట్టణ,మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎన్‌సీఎస్‌టీ సభ్యుడు జాతోత్ హుస్సేన్‌కు కలెక్టర్ అంకిత్ ఘన స్వాగతం

**నీలగిరి వార్త**

జిల్లా పర్యటనకు విచ్చేసిన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (చీజూ) గౌరవ సభ్యులు జాతోత్ హుస్సేన్‌కు సింగరేణి గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ పూల మొక్కను అందించి గౌరవ సభ్యులను సాదరంగా ఆహ్వానించారు. జిల్లాలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గిరిజనులకు మెరుగైన మౌలిక వసతులు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అందిస్తున్న సేవలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం కోసం వరుణ యాగంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త**

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం (శివాలయం)లో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సహస్ర పట్టాభిషేకం (వరుణ యాగం) కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లికార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సహస్ర పట్టాభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, వ్యవసాయానికి అవసరమైన నీరు సమృద్ధిగా లభించి రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.వరుణ యాగం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# మణుగూరులో కల్తీ పాయింట్లు, రెస్టారెంట్లపై తనిఖీలు చేపట్టాలి

## అధికారులకు సామాజిక సేవకుడు కర్నే బాబురావు వినతి

**నీలగిరి వార్త**

మణుగూరు మండలంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కర్రీ పాయింట్లు, ఫ్రైడ్ రైస్, నూడిల్స్ సెంటర్లు, చిన్న రెస్టారెంట్లపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సామాజిక సేవకుడు కర్నే బాబురావు అ మండల ప్రపారు. మణుగూ రు మున్సిపాలిటీతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో రోజురోజుకూ కొత్త ఆహార విక్రయ కేంద్రాలు ఏర్పడు తున్నప్పటికీ, వాటిపై సంబంధిత శాఖల అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ లు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.అనేక రెస్టారెంట్లు, కర్రీ పాయిం ట్లలో ధరల పట్టికలు ప్రదర్శించడం లేదని, ఒకే రకమైన ఆహార పదార్థానికి ఒక్కోచోట ఒక్కో ధర వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుం డా నాణ్యత లేని ముడి పదార్థాలు, నాసిరకం వంట నూనెలు వినియోగిస్తు నాణ్యతతో పాటు వంటశాలల పరిశుభ్రతచే బియ్యం వినియోగంపై వస్తున్న ఆరోపణలపై కూడా తనిఖీల ద్వారా నిజానిజాలు తేల్చాలని అన్నారు .అనుమతులు, లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్న ఆహార కేంద్రాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవా లని, ప్రతి రెస్టారెంట్‌లో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నాసిరకం లేదా కల్తీ ఆహార పదార్థాలు వినియో గిస్తున్నట్లు తేలితే




బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు .మున్సిపల్, పంచాయతీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టి నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు ."ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా అధికారు లు చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించే ఆహార కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని కర్నే బాబురావు అన్నారు.



# కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ.

## కొత్తవాడలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 3150 ఆధ్వర్యంలో కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొత్తవాడలో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ మహిళలకు ఈ రోజు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 3150 ప్రాజెక్ట్ చైర్మన్, డా.|| బెతి అశోక్ బాబు 23వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు అందిస్తున్న కుట్టుశిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి, వారు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమ నిర్వాహకులు గజ్జెల కావ్య, ఆడెపు శిరీష, చిప్ప కావ్య మాట్లాడుతూ, మహిళలకు శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సెంటర్‌ను ఏర్పాటు చేసి సహకరిస్తున్న చిప్ప వెంకటేశ్వర్లు గారికి, అలాగే ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 3150 సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణా కేంద్రం ద్వారా ఇప్పటివరకు 100 మంది మహిళలు కుట్టుశిక్షణ పూర్తి చేసుకుని ఉపాధి పొందుతున్నారని వారు తెలిపారు. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మహిళా సాధికారతకు మరింత ఊతమివ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# విగ్రహాల విక్రయాలకు నగరంలో అనువైన ప్రాంతాల గుర్తింపు.

**గణేశ్ విగ్రహాల విక్రయాలు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.**

**బల్దియా కమిషనర్ వెంకన్న.**

**గణేశ్ విగ్రహాల తయారీ,విక్రయదారులతో టౌన్ ప్లానింగ్, పోలీస్ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారుల సమన్వయ సమావేశం.**

**ప్రధాన రహదారులు, డ్రైనేజీలపై విగ్రహాల విక్రయాలు చేపట్టవద్దు.**

**విక్రయదారుల సూచనల మేరకు ఆయా ప్రాంతాల్లో కనీస సౌకర్యాల కల్పన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నగరంలో గణేశ్ విగ్రహాల విక్రయాలు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గణేశ్ విగ్రహాల తయారీదారులు, విక్రయదారులు సహకరించాలని బల్దియా కమిషనర్ టి. వెంకన్న సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు, గణేశ్ విగ్రహాల తయారీదారులు, విక్రయదారులతో కమిషనర్ వెంకన్న సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల విక్రయాల కారణంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధాన రహదారులు, డ్రైనేజీలపై విగ్రహాలను ఏర్పాటు చేసి విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా గుర్తించిన అనువైన ప్రాంతాల్లో మాత్రమే విగ్రహాలను ఏర్పాటు చేసి విక్రయించాలని సూచించారు. గణేశ్ విగ్రహాల విక్రయాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ కోరారు. విక్రయదారులు, తయారీదారులు అధికారులు సూచించే నిబంధనలను పాటిస్తూ సహకరించాలని తెలిపారు. నగరంలో గణేశ్ విగ్రహాల విక్రయాలకు అనువైన ప్రాంతాలను అధికారులు గుర్తించినట్లు కమిషనర్ వెల్లడించారు. హన్మకొండలోని పద్మాక్షి మైదానం, హయగ్రీవాచారి గ్రౌండ్స్, ఉర్సు, ఓసిటీ మైదానం, ఖిలా వరంగల్‌లోని మైదానాలు, అలాగే తోట మైదానాలను అవసరానుసారం వినియోగించుకునేలా గుర్తించినట్లు తెలిపారు. గణేశ్ విగ్రహాల విక్రయదారుల సంఘం ప్రతినిధుల సూచనలు, అవసరాలను పరిగణనలోకి



తీసుకుని గుర్తించిన ప్రాంతాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల విక్రయాలకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో విక్రయదారులకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విక్రయాలు క్రమబద్ధంగా, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా జరిగేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు, విక్రయదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ విక్రయదారులు తమ కార్యకలాపాలను నిర్వహించాలని, తద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ టి. వెంకన్న కోరారు. ఈ సమావేశంలో బల్దియా సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ ఏ సి పి ఖలీల్ ట్రాఫిక్ సీఐలు సుజాత, వెంకన్న, రామకృష్ణ, లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎస్ఐలు టౌన్ ప్లానింగ్ అధికారులు, గణేశ్ విగ్రహాల తయారీదారులు, విక్రయదారుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమ నేత సారంపల్లి మల్లారెడ్డి ఆకస్మిక మృతి తీరని లోటు.

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రైతాంగ ఉద్యమ నేత, సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, శోకాన్ని కలిగించిందని, ఆయన మృతి రైతాంగ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని ఆయన తెలిపారు.

రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అమరజీవి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి అని, రైతు కూలీలు, పేదల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, ముఖ్యంగా రైతాంగ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సీపీఎం శ్రేణులకు ఎంసిపిఐ(యు) తరపున ప్రగాఢ సానుభూతిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. రైతాంగ, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పెద్దారపు రమేష్ పేర్కొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ మిల్స్ కాలనీ మరియు సిసిఎస్ పోలీసలు సంయుక్తంగా సోమవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 12 లక్షల విలువ గల 70.19 గ్రాముల బంగారు అభరణాలు, 527.9గ్రాముల వెండి, 29,875/- రూపాయలు నగదు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాలకు సంబంధించి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కాగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అదేశాల ప్రత్యేక దర్యాప్తు బృందాలను నియమించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ప్రత్యేక దృష్టి సారించి నేర విచారణ చేయడం జరిగింది. గత కాలంగా జరిగిన చోరీలను విశ్లేషణ చేయగా ఈ రోజు ఉదయం ఒక అనుమానిత వ్యక్తిని అదుపులో తీసుకోని విచారించగా మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీలకు సంబందించి కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి.

ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల,(27) నివాసం పెద్దపల్లి, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుతం మహారాష్ట్ర లోని చంద్రపూర్‌లో నివాసం వుంటున్న నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాని తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ రోజు ఉదయం మీల్స్ కాలనీ పోలీసులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో అరెస్టు నిందితుడు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోని విచారించగా నిందితుడు పగటి సమాయల్లో తాళం వేసివున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు 2024, 2025 మహారాష్ట్రలో మొత్తం నాలుగు చోరీలకు పాల్పడటంతో నిందితుడిని మహరాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించగా, బెయిల్‌పై జైలు విడుదలయినాడు. నిందితుడు జైలు నుండి విడుదల ఆయిన అతనిలో ఎలాంటి మార్పురాకపోవడం మరో మారు నిందితుడు ఈ సంవత్సరం మీల్స్ కాలనీ పరిధిలోని శివనగర్, ఎస్.ఆర్.ఆర్ నగర్ ప్రాంతంలో తాళం వేసి వున్న ఇండ్లల్లో వరుస చోరీలకు పాల్పడినట్లుగా నిందితుడు విచారణలో వెల్లడించాడు. చోరీకి పాల్పడిన అంతర్ రాష్ట్ర నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ రామకృష్ణ మీల్స్‌కాలనీ ఇన్స్ స్పెక్టర్ స్వామి, ఎస్. ఐ మహేష్, ఏ. ఏ.ఓ సల్మాన్ పాషా తో పాటు క్రింగ్ సిసి ఎస్. మీల్స్ కాలనీ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మిర్యాలగూడలో ఘనంగా సహస్ర ఘటాభిషేకం, వరుణ యాగం

నీలగిరి వార్త.

మిర్యాలగూడ పట్టణంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం, వరుణ యాగం నిర్వహించారు. స్థానిక శివాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుభపరిణామంగా నిలిచింది. ఈ సందర్భంగా శివాలయంలో సహస్ర ఘటాలతో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) గారి తనయుడు ప్రసన్న కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష--నవీన్ కుమార్ దంపతులు, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, పట్టణ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి భోగవెల్లి వెంకట రమణ చౌదరి, కోశాధికారి గందె రాము పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రైస్ మిల్లర్లు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై యజ్ఞక్రతువులో పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని, పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. రైతుల సంక్షేమం, ప్రజల క్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.



# విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు.

**ట్రాఫిక్ నియంత్రణకు సమన్వయంతో పటిష్ట చర్యలు.**

**పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సమన్వయంతో చర్యలు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం వరంగల్ పబ్లిక్ స్కూల్ నుంచి రాజ్ హోటల్ వరకు పోలీస్, బల్దియా, రోడ్లు--భవనాల శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా పాఠశాల ప్రారంభం, ముగింపు సమయాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ట్రాఫిక్ భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించేలా అవసరమైన చర్యలు చేపట్టడం, ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా క్రమబద్ధీకరించడం, అనవసరమైన క్రాస్ మూమెంట్స్‌ను నియంత్రించడం వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. అలాగే రహదారి మధ్యలో ఉన్న డివైడర్లను పరిశీలించి, విద్యార్థులు, పాదచారులు అనధికారికంగా రోడ్డు దాటే అవకాశం ఉన్న ప్రాంతాల్లో డివైడర్ ఓపెనింగ్స్‌ను మూసివేయడం, అవసరమైన చోట్ల మాత్రమే ఓపెనింగ్స్ ఉంచడం వంటి చర్యలపై చర్చించారు. పాఠశాల పరిసరాల్లో వాహనాల పార్కింగ్, పాఠశాల బస్సుల రాకపోకలు, పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను కూడా పరిశీలించారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా, పాఠశాల పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ పెంచడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, డీసీపీ సెంట్రల్ జోన్ ధార కవిత, ఏసీపీ ట్రాఫిక్ సత్యనారాయణ, ఆర్అండ్‌బీ జిల్లా అధికారి, జి డబ్ల్యూ ఎం సి ఎస్ఈ రాజ్‌కుమార్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అమెరికా పర్యటనను రద్దు పరచిన బిజెపి మోడీ ప్రభుత్వం

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అధికారికంగా పర్యటించాల్సిన సీఎం అమెరికా పర్యటనను మోడీ కేవలం రాజకీయ కోణాల్లో ఉద్దేశపూర్వకంగా, కుట్రపూర్తికంగా రద్దు పరచారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు సపవట్ గోవింద నాయక్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో విద్య క్రీడలు 2020- 47 రేజింగ్ తెలంగాణలో భాగంగా పర్యటన విద్య క్రీడా అభివృద్ధికి ప్రణాళికలను రచించి ముందస్తు తెలియజేసినప్పటికీ దానిని కేవలం రాజకీయ కక్షతో రద్దు పరచడం సమంజసం కాదని అన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రపంచ దేశాలు తిరగవచ్చు ఆయన రాష్ట్ర మైన గుజరాత్ ముఖ్యమంత్రి సైతం అమెరికా పర్యటన వెళ్లవచ్చని తెలంగాణ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి హోదాలో వెళితే దానిని రద్దు పరచి తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. దీనిని తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు సిగ్గుపడాలని ఎంపీలుగా గెలిచిన తెలంగాణ అభివృద్ధి పట్ల నోరు మెదపని బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే తో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు సైతం పార్లమెంటులో నిలదీస్తారని పేర్కొన్నారు.

# ఫ్రెషర్స్ పార్టీకి హాజరైన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**మునగాల,ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 24**

మునగాల:మండలపరిధిలోని ఆకుపాముల గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.అనంతరం మండలపరిధిలోని బరాఖాతిగూడెం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రంథాలయజిల్లా చైర్మన్ వంగవీటి రామారావు, నరసింహపురం గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రిటన్ పార్లమెంట్‌లో మారు మోగనున్న చండూరు ఇక్కత్‌చేనేత వస్త్రాల తయారీ...





## పరిశీలించిన ప్రముఖులు..

## అంతర్జాతీయ వేదికపై చండూరుకు అరుదైన గుర్తింపు

**, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 24:**

నల్గొండ జిల్లా చండూరు చేనేతకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు దక్కబోతోంది. త్వరలో బ్రిటన్ పార్లమెంట్‌లో నిర్వహించనున్న ప్రత్యేక సదస్సులో చండూరుకు చెందిన ప్రసిద్ధ తెలియా రుమాల్, ఇక్కత్ వస్త్రాల ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేయనున్నట్లు నేషనల్ హ్యాండ్లూమ్ బ్రాండ్ అంబాసిడర్, మిస్ ఆసియా రష్మి ఠాకూర్ తెలిపారు. సోమవారం చండూరు పట్టణంలో ఆమెతో పాటు టీటీడీ వస్త్రాల కమిటీ చైర్మన్, తెలంగాణ హ్యాండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎస్.అరుణ్‌కుమార్, పద్మశ్రీ, జాతీయ చేనేత అవార్డు గ్రహీత గజం అంజయ్య పర్యటించారు.?మగ్గాలపై తయారీ పరిశీలనచండూరుకు చేరుకున్న ప్రముఖులకు చేనేత కార్మికులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు శ్రీ మార్కండేశ్వర దేవాలయం వద్ద పూర్ణకుంభం, వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్థానిక మగ్గాల వద్దకు వెళ్లిన ప్రముఖులు చీరలు, తెలియా రుమాళ్లు, ఇక్కత్ వస్త్రాల తయారీ విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి నూలు తయారీ, రంగులు, డిజైన్లు, వస్త్రాల నాణ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**బ్రిటన్ పార్లమెంట్‌కు తెలియా రుమాల్...**

రష్మి ఠాకూర్ మాట్లాడుతూ బ్రిటిష్ పార్లమెంట్‌లో త్వరలో జరగనున్న ప్రత్యేక సదస్సుకు తనకు ఆహ్వానం అందిందన్నారు. ఆ కార్యక్రమానికి చండూరుకు చెందిన తెలియా రుమాల్ వస్త్రధారణతో హాజరై చండూరు చేనేత ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతానన్నారు. అంతర్జాతీయ ర్యాంప్‌వాక్‌లో తాను ధరించిన ఇక్కత్ గౌన్ విశేష ఆదరణ పొందిందని, అదే స్థాయిలో చండూరు ఇక్కత్‌కు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. స్వాతంత్ర్యోద్యమానికి ముందునుంచే కొనసాగుతున్న సంప్రదాయ చేనేత కళను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

**పథకాలు అందేలా కృషి...**

హ్యాండ్లూమ్స్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎస్.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ చండూరు చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా తనవంతు కృషి చేస్తానన్నారు. చండూరుకు చెందిన చిలుకూరి శ్రీనివాస్ తయారు చేస్తున్న వస్త్రాలను తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరస్వామి అలంకరణకు వినియోగించడం ఈ ప్రాంతానికి మరిన్ని అవార్డులు రావాలి...పద్మశ్రీ గజం అంజయ్య మాట్లాడుతూ చేనేత రంగంలో తాను పద్మశ్రీ అవార్డు అందుకున్నానని, చండూరు చేనేత కళాకారులు కూడా జాతీయ స్థాయిలో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ చేనేత అవార్డులు అందుకున్న చిలుకూరి శ్రీనివాస్, గంజి యాదగిరిని అభినందించారు. చండూరు చేనేతకు లభిస్తున్న గుర్తింపు కార్మికుల నైపుణ్యానికి నిదర్శనమన్నారు.

?కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, చేనేత సహకార సంఘం చైర్మన్ పున ధర్మేందర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, కోమటి వీరేశం, రావిరాల నాగేశ్, రాపోలు వెంకటేశం, రాపోలు ప్రభాకర్, గంజి గంగాధర్, గంజి శ్రీనివాసులు, గంజి వెంకటేశం, గుంటి వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, గంజి అశోక్‌కుమార్, జు వెంకటేశం, ఏల శ్రీనివాసులు, తిరందాసు సుధా శ్రీనివాసులు, గుర్రం కవితారాము, కందగట్ల భావనఋషి, కిరణ్, చిలుకూరి మణి, రవి తదితరులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

?

# మూడేళ్లుగా ఆగిన స్కూల్ బిల్డింగ్

## అరకొర గదుల్లో చదువులు.. అప్పుడప్పుడు ఆరుబయటే క్లాసులు

## అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నిరసన

## ఆరు నెలల్లో పూర్తి చేయాలి: మాజీ జెడ్పీటీసీ వెంకటేశం

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 24:**

మూడేళ్లుగా పాఠశాల భవన నిర్మాణం సాగుతూనే ఉంది.. కానీ భవనం మాత్రం పూర్తికాలేదు. 'మన ఊరు--మన బడి' పథకం కింద గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల కోసం చేపట్టిన భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు జడ్పీ ఉన్నత పాఠశాలలోని అరకొర గదుల్లో చదువుకోవాల్సి వస్తోంది. పరిస్థితులు అనుకూలించని సమయంలో ఆరుబయటే పాఠాలు వినాల్సిన దుస్థితి నెలకొంది.

?మూడేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.?ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన నిర్మాణ పనులు ప్రభుత్వం మారిన తర్వాత నిలిచిపోయాయని అన్నారు. మూడేళ్లుగా పనులు ముందుకు సాగక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. చిన్నారులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. స్థానిక అధికార పార్టీ నాయకులు ఈ విషయాన్నిఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి ఆరు నెలల్లో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామస్థులు, పెద్దల సహకారంతో చందాలు సేకరించి అయినా భవనాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం ఎంపీడీవో హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, వార్డు సభ్యులు పున్న కిషోర్, చిలుకూరి ఆంజయ్య, గోరిగె సత్తయ్య, పిశికె రాంబాబు, గోరిగే శంకర్, నారని జగన్, పున్న ఆనంద్, జూలూరు పురుషోత్తం, తిరందాసు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నాం

## -ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం

## -200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల అమలు

## -రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## -మంథని గంగాపురి వద్ద రూ.2.55 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం

**నీలగిరివార్త:**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సోమవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి వద్ద రూ.2.55 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సంక్షేమాన్ని అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.మంథని ప్రాంతంలో విద్యుత్ సరఫరాను మరింత మోంటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రజా సంక్షేమ వృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మంజూరైన నిధులను సకాలంలో వినియోగిస్తూ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.భూ‌మ్రాత్రి వెల్లడించారు. భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా అధికారులు సమగ్రంగా పనిచేయాలని సూచించారు.రైతులు, ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. భూ భారతి ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతాయని మంత్రి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని అన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా ప్రజని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించాలని, వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్డీఓ సురేష్, పెద్దపల్లి ఎస్ఈ వి గంగాధర్, మంథని ఆపరేషన్ డిఇ వి ప్రభాకర్, కన్స్ట్రక్షన్ డిఈ కే శ్రీనివాస్ రెడ్డి, ఆపరేషన్ ఏడి వెంకట నారాయణ, కన్స్ట్రక్షన్ ఏడి సత్యనారాయణ, విద్యుత్ సిబ్బంది,ఇతర ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీ ఎస్






## నేడు వికారాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ పరిసరాల్లో పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని నిరంతరం కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులు, ఫైళ్లు, కేసులకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, వికారాబాద్ సబ్–డివిజన్ పరిధిలోని కేసుల స్థితిగతులను సమీక్షించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ కేసులు, సీడీ ఫైళ్లు, కోర్టు కేసులు, వారెంట్లు, దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యతతో పాటు వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని, శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలను సేకరించాలని, సి సి టీ ఎన్ యస్ ఈ సాక్ష్య వంటి సాంకేతిక సాధనాలను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా దర్యాప్తులో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, అనుమానితులు మరియు నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణలో భాగంగా బీట్ పోలీసింగ్, పెట్రోలింగ్ మరియు విజిబుల్ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నేరాలు జరిగే ప్రాంతాలు, సమయాలు. నేరాల స్వభావాన్ని విశ్లేషించి, అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఎస్పీ. సూచించారు. ముఖ్యంగా దొంగతనాలు, మహిళలు. బాలికలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వికారాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ పరిస్థితిని కూడా ఎస్పీ. సమీక్షించారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు. ఇతర అధిక ట్రాఫిక్ ఉండే ప్రాంతాలను గుర్తించి, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రతి కేసు దర్యాప్తులో నాణ్యత, పారదర్శకత. వేగం చాలా ముఖ్యమైనవి. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలి. నేర నియంత్రణతో పాటు ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు మరియు పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజలకు సత్వర మరియు పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడమే మన ప్రధాన లక్ష్యం." అని అన్నారు. అనంతరం ఎస్పీ డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వార్షిక తనిఖీలో వికారాబాద్ డీఎస్పీ, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, సబ్–డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలోస్వీకరించిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 109 దరఖాస్తులను స్వీకరించారు. పెన్షన్, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు,, సంబందిత శాఖలకు సంబంధించి దరకాస్తు లను స్వీకరించారు. పజల నుండి అందిన వినతులను స్వీకరించి, వాటిని సంబందిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని, శాఖ ల వారిగా పెండింగ్ ఉన్న వాటిని త్వరితిగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారము ప్రతి మండలం ఏం పి డి ఓ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, మండలాల లో ఉండే ప్రజలు ప్రతి సోమవారం మండలాల్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని' మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి, జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ స్వర్ణ లత, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సభలు నిర్వహించాలి

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం–6, 7, 8 అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు. అవసరం ఉన్నచోట అదనపు ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు రేపటి లోగా పంపించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, నోటీసులను సంబంధిత ఓటర్లకు 3 రోజులలోగా అందిస్తామని తెలిపారు. కార్యాచరణ ప్రకారం




గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని, అదనపు ఎ.ఈ.ఆర్.ఓ ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) వెంకటా చారి,డి ఆర్ ఓ స్వర్ణ లత , ఆర్ డి ఓ వాసు చంద్ర , ఎన్నికల సుపరింటేన్డెంట్ నేమత్ హాలి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లో భూముల రీ సర్వే పనుల పురోగతిపై తహసిల్దారులతో సమక్ష సమావేశం నిర్వహించిన

## వికారాబాద్ జిల్లా కలెక్టర్, దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం జిల్లాలో చేపడుతున్న రీ సర్వే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాల వారీగా రీ సర్వే ప్రక్రియ, భూ రికార్డుల పరిశీలన, సర్వే పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రీ సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, రైతులు మరియు భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్లు తమ మండలాల పరిధిలో రీ సర్వే పనుల ప్రస్తుత స్థితిగతులను, పెండింగ్ అంశాలను కలెక్టర్‌కు వివరించారు. సర్వే ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటిస్తూ భూ రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభలు నిర్వహించి రీ సర్వే పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటా చారి, డి ఆర్ ఓ స్వర్ణ లత, ఆర్ డి ఓ వాసు చంద్ర,డిప్యూటీ కలెక్టర్ పూజ ,ఏ డి సర్వే ల్యాండ్ మధుసూదన్,అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ నుంచి అర్హత కలిగిన పట్టా భూములను తొలగించాలి






## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**నీలగిరి వార్త**

కరీంనగర్ నియోజకవర్గంలోని అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. భూ బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 22ఏ నిబంధనలను దుర్వినియోగం చేస్తూ ప్రైవేటు పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని గంగుల ఆరోపించారు. రేకుర్తి, కొత్తయా స్వాడ, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతా ల్లోని అర్హత కలిగిన భూములను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ సెక్షన్ దుర్వినియోగంపై నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను ఉద్ధృతం చేసి అవసరమైతే 'చలో సెక్రటేరియట్' చేపడతామని గంగుల హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్, పలువురు కార్పొరేటర్లు, భూ బాధితులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చక్రి పద్మ అవార్డుతో తాండూరు చిన్నారుల ప్రతిభకు గుర్తింపు

## భరతనాట్యంలో అద్భుత ప్రతిభ.. ప్రశంసా పత్రాలతో సత్కారం

**నీలగిరి వార్త**

భరతనాట్యంలో ప్రతిభ కనబరిచి తాండూరు మండలానికి చెందిన చిన్నారులు శ్రీ చక్రి పద్మ అవార్డును సొంతం చేసుకున్నారు. మండలానికి చెందిన కాంద్ర సాయి తేజస్వి, మను శ్రీ, ఎల్లాకుల తనశ్విత, అవంతిక, సాయి శివాని, సాత్విక తేజ్ భరతనాట్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. భద్రాద్రి సాంస్కృతిక వారధి ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన నాట్యాంజలి కార్యక్రమంలో ఈ చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరతనాట్యంలో తమ ప్రతిభను ప్రదర్శించినందుకు నిర్వాహకులు చల్ల కొండలరావు చేతుల మీదుగా శ్రీ చక్రి పద్మ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ చిన్నారులందరూ ప్రముఖ నాట్య శిక్షకురాలు వల్లభనేని నాగమణి ఆధ్వర్యంలో భరతనాట్యంలో శిక్షణ పొందుతున్నారు. విద్యాభ్యాసంతో పాటు కళారంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ అవార్డులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యా భారతి పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఈ ఘనత సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్తో పాటు ఉపాధ్యాయులు వారిని అభినందించారు. భవిష్యత్తులోనూ భరతనాట్య రంగంలో మరిన్ని విజయాలు సాధించి తాండూరు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెట్ వెంటనే విడుదల చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని విద్యా సంవత్సరాలుగా విద్యార్థులకు బాకీ ఉన్న ఫీజు రీయంబర్స్ మెట్ బాకీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు చేపడుతున్న 48 గంటల నిరహార దీక్షకు మద్దతుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫీజుల బకాయి - బీజేపీ లడాయి మీద నిరసన కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం ముందు గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జి లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, పెండింగ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వానికి కాలేజీలకు మధ్య విద్యార్థుల భవిష్యత్తు నలిగిపోతుంది అని అన్నారు. వెంటనే విడుదల చేయకపోతే ఉద్యమం ఉధృతం అవుతుందని అన్నారు.



# జాతీయ జనగణనలో కులగణన చేర్చాలి

**నీల నాగరాజు బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు.**

**సాప శివరాములు సంక్షేమ సంఘం అధ్యక్షులు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి కలెక్టరేట్ లో ప్రజావాణి లో అదనపు కలెక్టర్ విక్టర్ కి వినతిపత్రం పత్రం అందచేసిన బిసి సంఘం ప్రతినిధులు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని ప్రకటించింది.కానీ ఇప్పుడు కులగనన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా,ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా,బీసీ కాలం లేకుండానే,రెండవసారి కూడా జాతీయ జన గణన ఆగస్టు 17వ తేదీ నుండి ప్రారంభం మొదలుపెట్టింది.దేశంలో పులులకు, జంతువులకు లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు అత్యధిక జనాబా వున్న బిసి లను లెక్కించకపోవడం శోచనీయమని అన్నారు.కొంత మంది బిసి వ్యతిరేకులు బీసీ కులగననను తప్పుదారి పట్టించడానికే రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం చేపడుతున్నారు.రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం చేసేవాళ్లంత దేశద్రోహులే అని అన్నారు.80 ఏళ్లు దేశ సంపద దోచుకున్న వాళ్లే రిజర్వేషన్ల మీద విషం వెళ్లగకుతున్నారు.రిజర్వేషన్ల కృత్రిమ వ్యతిరేక ఉద్యమాన్ని నడిపించే వాళ్ళ భరతం పడతాం అన్నారు.దేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక రిజర్వేషన్లను రద్దు చేయాలని ఢిల్లీలో ఆందోళన చేపట్టడం చాలా సిగ్గుచేటని,80 ఏళ్లుగా దేశాన్ని పందికొక్కుల దోచుకున్న వాళ్ల వారసులే రిజర్వేషన్ల వ్యతిరేక కృతిమ ఉద్యమాన్ని నడిపిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగలను చేపట్టి బీసీ కులాల లెక్కలను జనాబా దామాషా పద్ధతిన బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు తగ్గాలని ఒక వైపు దేశవ్యాప్తంగా బీసీలు పోరాడుతుంటే బీసీ కులగనన కనుమరుగు చేసి, బీసీలను తప్పుదారి పట్టించడానికి దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ వ్యతిరేకులు గత కొన్ని నెలలుగా ఆన్ లైన్ ద్వారా ఇప్పుడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఉద్యమాన్ని చేపడుతున్నారని, నాటి మండల్ ఉద్యమంలో రిజర్వేషన్లు వ్యతిరేకించిన వారి వారసులే ఈరోజు సామాజిక రిజర్వేషన్ లు రద్దు చేయాలని రిజర్వేషన్ వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ లపై విషం కక్కుతున్నారని ఆయన ఆరోపించారు.రిజర్వేషన్లను వ్యతిరేకించే వాళ్ళు మొదటగా రాజ్యాంగానికి విరుద్ధంగా అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేయాలని ఆ తర్వాతనే సామాజిక రిజర్వేషన్లపై చర్చ పెట్టాలని కోరారు, రిజర్వేషన్లపై ప్రతిరోజు కుట్రలు చేస్తున్న వారికి ఒకటి సవాల్ చేస్తున్నాశీ, రిజర్వేషన్లు రద్దు కావాలని మేము కూడా కోరుకుంటున్నాం కానీ దేశ సంపదను, దేశంలోని సహజ వనరులను పందికొక్కుల దోస్కతిన్న కార్పొరేట్ దిగ్గజాలు, పెట్టుబడుదారులు, భూస్వాములు మొదలుకొని అందరి ఆస్తి హక్కులను రద్దుచేసి, దేశ సంపదను జాతీయం చేసి జనాభా దామాషా ప్రకారం సమానమైన పంపిణీ చేపట్టిన తర్వాత రిజర్వేషన్లు రద్దు చేసుకోవచ్చని సవాల్ విసిరారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు దాటుతున్న దేశంలో ఇంకా కులవివక్షత సామాజిక అసమానతలు, ఆర్థిక దోపిడి పోలేదన్నారు, ఉన్నవాళ్లు రోజురోజుకు లక్షల కోట్లకు పరిగెత్తుతుంటే లేని వాళ్ళు కులవృత్తుల చేసుకునే వాళ్ళు,పేద మధ్యతరగతి ప్రజలు కనీస జీవన ప్రమాణాలతో కూడిన జీవితాన్ని కూడా గడపలేక పోతున్నారని,దేశంలోని 90 శాతం మంది ప్రజలకుఏ విద్యా ఉద్యోగం ఉపాధి ఆరోగ్యం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభాల లక్ష్మణ్ యాదవ్,బీసీ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నాగోజి నారాయణరావు,అబ్దుల్ అజీజ్,మారోజు మోహనా చారి,కామారెడ్డి టౌన్ అధ్యక్షులు జోగ్రీగల నరసయ్య,బీసీ సంఘం జిల్లా విద్యార్థి ప్రధాన కార్యదర్శి దయాకర్, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి సోమవారం65 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 65 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపించి నిబంధనల ప్రకారం పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, భూ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, సీఈఓ చందర్, డిఆర్ఓ పాండు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# యంగ్ ఇండియా పాఠశాలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి

**డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేయాలి**

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్ కి దగ్గరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు ఉన్నాయని,ఆ భూములలో విద్యాసంస్థల ఏర్పాటు చేసి అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సాంకేతికపరమైన విద్యాసంస్థలు లేక ఇప్పటికే కామారెడ్డి వెనుకబడిపోయిందని ఏటీసీ సెంటర్ ను కూడా భిక్కనూరులో కాకుండా కామారెడ్డి లో ఏర్పాటు చేస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరు విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ విషయాన్ని గమనించి జిల్లా కేంద్రంలోనే విద్యాసంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భిక్కనూరు మండలంలో ఫార్మా కంపెనీల వలన ఎన్నో ఇబ్బందులను చాల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్నారని, రాబోయే రోజుల్లో తాగే నీరు,పీల్చే గాలి,భూములు కాలుష్యం అయిపోయి ప్రజలు గ్రామాలను విడిచి పెట్టే పరిస్థితులు రానున్నాయని వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలో అన్ని రకాల సదుపాయాలు ఉన్న డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేసినట్లయితే కామారెడ్డి జిల్లా కేంద్రం అభివృద్ధితో పాటుగా విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి పర్యటనలో ఎద్యుకేషన్ ఏర్పాటు చేస్తానని డిగ్రీ కళాశాల భూములలో విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తానని మోసం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఈ భూములలో విద్యాసంస్థల ఏర్పాటు చేయాలని కోరారు.



# కామారెడ్డి జిల్లా తొలి పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా రంజిత్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కే. రంజిత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు బి. సంతోష్ కుమార్, పి.ఎన్. సాయి ప్రసన్న, సెక్రటరీ తులా శ్రీధర్, జాయింట్ సెక్రటరీ కే. మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్. శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్. సాయిలు తదితర కార్యవర్గ సభ్యులు ఎస్పీ ని కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారుల సంక్షేమం, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా పనిచేస్తూ, పోలీస్ శాఖలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.



# తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అనాదిగా వస్తున్న ఆచారాన్ని కాదని, కొడుకులు లేరనే కొరత లేకుండా తల్లికి కూతురే తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు అడ్లూర్ ఎస్సీ కాలనీకి చెందిన పెరుమాండ్ల రాజమణి అనే మహిళ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమెకు భూమవ్వ ఒక్కతే కుమార్తె కావడంతో తల్లికి అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించింది. మారుతున్న కాలంలో ఇలాంటి ఘటనలు సమాజంలో మార్పుకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# భూ వివాదం నేపథ్యంలో ఐదు కుటుంబాలను కుల బహిష్కరణ వేటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోకుల్ 2వ తాండలో భూ వివాదం నేపథ్యంలో ఐదు కుటుంబాలను కుల బహిష్కరణ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మాలోత్ బాల్ సింగ్, సేవే రామ్, బావ్య, తారాచంద్, బాలు కుటుంబాలకు చెందిన వ్యవసాయ భూమి వద్ద సుమారు 15 ఏళ్ల క్రితం బోరు, రోడ్డు విషయంలో వివాదం తలెత్తిందని చెబుతున్నారు.ఆ భూమిలో తండావాసులు కమిటీ బోరు ఏర్పాటు చేశారని, అనంతరం అదే బోరును సాకుగా చూపుతూ తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించడంతో తమపై తండా పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసి కుల బహిష్కరణ చేశారని వాపోతున్నారు.శీతల్, తీజ్ పండుగల సందర్భంగా కూడా తమను గుడి వద్దకు రానివ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు.. ఈ ఐదు కుటుంబాలతో ఎవరైనా మాట్లాడితే 50 వేల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించినట్లు ఆరోపిస్తున్నారు.తిరిగి కులంలో చేర్చుకోవాలంటే ఒక్కో కుటుంబం లక్ష రూపాయల చొప్పున మొత్తం ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని తండా పెద్దలు డిమాండ్ చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. భూ వివాదం పేరుతో తమ కుటుంబాలను సామాజికంగా వెలివేయడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఐదు కుటుంబాలు. అధికారులు వెంటనే చొరవ తీసుకొని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



# రాఖీలు తయారుచేసిన దివ్యాంగుల పునరావాస కేంద్రంలోని మానసిక విభాగం పిల్లలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం లోని దివ్యాంగుల పునరావాస కేంద్రం లోని (ఎన్ హెచ్ సి) మానసిక విభాగం (ఎం ఆర్) పిల్లలు రాఖీలు తయారు చేయడం అయినది.

మానసిక దివ్యాంగులకు చిన్న చిన్న నైపుణ్యాల శిక్షణ లు ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి శిక్షణ లో భాగంగా వివిధ డిజైన్ లలో 250 రాకీలను వివిధ రూపాలలో ఆకర్షణీయంగా తయ్యారు చేసి వారి నైపుణ్యాలు ప్రదర్శించడం జరిగినది. ఈ రోజు ఇట్టి స్పెషల్ రాఖీలును జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐ డి ఓ సి వద్ద ప్రత్యేకం గా ఒక్క స్టాల్ నీ ఏర్పాటు చేసి విక్రేంచడం జరిగినది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, అదనపు డి ఆర్ డి ఓ కె.పి.విజయలక్ష్మి, జిల్లా అధికారులు మరియు డిపిఎం లు ఇట్టి స్టాల్ సందర్శించడం అయింది. అదనపు కలెక్టర్ రాఖీలు తయారు చేసిన ఎమ్ ఆర్ పిల్లలను మనస్సు పూర్తిగా అభినందించడమైనది. మానసిక దివ్యాంగుల ప్రయత్నాన్ని జిల్లా అధికారులు అందరూ అభినందించి రాఖీలు కొనుగోలు చేసి రాఖీలు తయారు చేసిన దివ్యాంగ పిల్లలను ప్రోత్సహించడం అయినది. ఎన్.హెచ్.సి పిల్లలు జిల్లా అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ ఒ ఎల్బీ) లకు, డిఆర్డిఓ కి జిల్లా అధికారులకు రాఖీలు కట్టి కృతజ్ఞతలు తెలుపడం అయినది.



# వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి






## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం- 2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అటవీ శాఖ నర్సరీలలో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించబడిన ప్రాంతాలలో ఎంపిక చేసిన మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షణ కూడా చేపట్టాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికేలా చూడాలని, పశువులు, జంతువుల నుండి కాపాడేందుకు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ లలో విరివిగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని, దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేకమైన ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంలో భాగంగా ప్రజలందరికీ తెలిసే విధంగా మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

# విదేశీ పర్యటనలో కామారెడ్డి జిల్లా కలెక్టర్

## కామారెడ్డి ఇంచార్జ్ కలెక్టర్ గా ప్రతిమా సింగ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ సోమవారం నుండి సెలవుల పై వెళ్ళనున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఆయన విదేశాలకు వెళ్తుండడంతో సెప్టెంబర్ 10 వరకు ఆయన సెలవులపై ఉండనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సెలవులపై ఉండడంతో సెలవులో ఉన్న కాలంలో కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఆమె కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించా






## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

### ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

### మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8, తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామ, వార్డు సభల్లో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు (లేదా) ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాల తెలిపారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివరిస్తూ.. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, ఎన్నికల సూపరిండెంట్ రాజేశ్వర్, తాసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగులోకి " ఖని " ప్రయాణ ప్రాంగణం.

## రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే చొరవతో ప్రయాణ ప్రాంగణం సుందరంగా

: నీలగిరి వార్త::



గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతో వెలుగులోకి ప్రయాణ ప్రాంగణం రావడం స్థానిక ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు సుందరంగా కనిపించే విధంగా ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న చెట్లను, దుకాణాలను తొలగించడం మూలంగా గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలా విధంగా సుందరంగా తయారు చేశారు. ఇంతకు పూర్వము గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం భారీ చెట్ల మూలంగా, దుకాణాల సముదాయంతో ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు, ప్రజలకు కనిపించకపోవడంతో ప్రయాణ ప్రాంగణం ఎక్కడ ఉంది అని తెలిసేది కాదు ప్రస్తుతము ప్రయాణ ప్రాంగణం కు అడ్డుగా ఉన్న వాటిని తొలగించడంతో ప్రయాణికులకు, ప్రజలకు గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం అందరికీ కనిపించేలాగా రాత్రి పూట ఐమాక్స్ లైటింగ్లతో సుందరంగా కనిపించేలాగా స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవ తీసుకున్నారు. ప్రయాణం ప్రాంగణం ముందు భారీ వాహనాలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆటోలను సైతం ప్రయాణ ప్రాంగణానికి దూరంగా మార్చారు. గోదావరిఖని ప్రయాణికులకు ప్రయాణ ప్రాంగణం కనిపించేలాగా చేసిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కు స్థానిక ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి దిశలో రామగుండం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడేపు రవి. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం ప్రజలకు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్న రామగుండం ఎమ్మెల్యే రామగుండం ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన రామగుండం గా మారుస్తారని రామగుండం ప్రజలు ఎమ్మెల్యే మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఎమ్మెల్యే అభివృద్ధితో ముందుకు సాగుతున్నారని, రామగుండం ను అభివృద్ధి దిశగా తీసుకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు రవి అన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు స్లేట్లు, పెన్సిళ్ల పంపిణీ...

: నీలగిరి వార్త:..

జమ్మికుంటలోని అంగన్‌వాడి పాఠశాలలో సోమవారం 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్, అంగన్‌వాడి విద్యార్థులు, చిన్నారులకు స్లేట్లు, స్లేట్ పెన్సిళ్లను,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి స్వర్ణలత నరేష్, మాట్లాడుతూ. 6వ వార్డు ప్రజలందరికీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సహకారంతో తమకు తోచిన విధంగా అవసరమైన వారికి సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ శారద, ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



# వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్






### నేడు వికారాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయ పరిసరాల్లో పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని నిరంతరం కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులు, ఫైళ్లు, కేసులకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, వికారాబాద్ సబ్-డివిజన్ పరిధిలోని కేసుల స్థితిగతులను సమీక్షించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ కేసులు, సీడీ ఫైళ్లు, కోర్టు కేసులు, వారెంట్లు, దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసులో నాణ్యతతో పాటు వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని, శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలను సేకరించాలని, సి సి టీ ఎన్ యస్ ఈ సాక్ష్య వంటి సాంకేతిక సాధనాలను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా దర్యాప్తులో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రౌడీషీటర్లు, అనుమానితులు మరియు నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణలో భాగంగా బీట్ పోలీసింగ్, పెట్రోలింగ్ మరియు విజిబుల్ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.నేరాలు జరిగే ప్రాంతాలు, సమయాలు. నేరాల స్వభావాన్ని విశ్లేషించి, అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఎస్పీ. సూచించారు. ముఖ్యంగా దొంగతనాలు, మహిళలు. బాలికలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వికారాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ పరిస్థితిని కూడా ఎస్పీ. సమీక్షించారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు. ఇతర అధిక ట్రాఫిక్ ఉండే ప్రాంతాలను గుర్తించి, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రతి కేసు దర్యాప్తులో నాణ్యత, పారదర్శకత. వేగం చాలా ముఖ్యమైనవి. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలి. నేర నియంత్రణతో పాటు ట్రాఫిక్ నిర్వహణ, మహిళలు మరియు పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజలకు సత్వర మరియు పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడమే మన ప్రధాన లక్ష్యం." అని అన్నారు.అనంతరం ఎస్పీ డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ వార్షిక తనిఖీలో వికారాబాద్ డీఎస్పీ, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, సబ్-డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సభలు నిర్వహించాలి

### ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంచుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు.అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని, పెండింగ్ లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నోటీసులు అందించాలని తెలిపారు.అవసరం ఉన్నచోట అదనపు ఎ.ఈ.ఆర్.ఓ.ల సంబంధిత ప్రతిపాదనలు రేపటి లోగా పంపించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ దాదాపు పూర్తి కావచ్చిందని, నోటీసులను సంబంధిత ఓటర్లకు 3 రోజులలోగా అందిస్తామని తెలిపారు.కార్యాచరణ ప్రకారం




గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని, అదనపు ఎ.ఈ.ఆర్.ఓ ల సంబంధిత ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు.వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) వెంకటా చారి,డి ఆర్ ఓ స్వర్ణ లత , ఆర్ డి ఓ వాసు చంద్ర , ఎన్నికల సుపరింటేన్డేంట్ నేమత్ హాలి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ వేళ సింగరేణి కార్మికులకు ఆత్మీయ పలకరింపు

### ఆర్జీ-1 సింగరేణి గనుల వద్ద కార్మికులకు రాఖీలు కట్టిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి

### కార్మికుల చేతులకు రాఖీలు కట్టి.. స్వీట్లు తినిపించిన బీజేపీ శ్రేణులు

### అన్నా--చెల్లెలు, అక్క--తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీక: కందుల సంధ్యారాణి

**నీలగిరి వార్త**




అన్నా--చెల్లెలు, అక్క--తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకుని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి బీజేపీ శ్రేణులతో కలిసి గోదావరిఖనిలోని ఆర్జీ-1 సింగరేణి గనుల వద్దకు వెళ్లారు.ఈ సందర్భంగా గనుల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికులను ఆప్యాయంగా పలకరించి వారి చేతులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ వారి క్షేమ సమా చారాన్ని, సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. కుటుంబంలో ఎన్ని కోపతాపాలు, విభేదాలు ఉన్నప్పటికీ రాఖీ పండుగ రోజున అందరూ ఒక్కటై సుఖసంతోషాల తో గడుపుతారని అన్నారు. అన్నా--చెల్లెలు, అక్క--తమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.రాఖీ పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు ముందస్తుగా ఆత్మీయతను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కుటుంబ సభ్యుల మాదిరిగానే సింగరేణి కార్మికుల మధ్య కూడా ఐకమత్యం, సోదరభావం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.సింగరేణి కార్మికులు తమ కష్టాన్ని, శ్రమను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు. వారి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.రాఖీ పండుగ సందర్భంగా సింగరేణి కార్మికుల పట్ల బీజేపీ శ్రేణులు చూపిన ఆప్యాయత అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ కోడూరి రమేష్, బియ్యాల మహేందర్, పాకాల నరసింహారెడ్డి, బూడిద హర్ష, కొట్టే నరేష్, శ్రీనివాస్, చింతం అంజి, గంగరాజు, ఎల్తూరి సరిత-రాజయ్య, మీసవికాస్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజావాణిలోస్వీకరించిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలు లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు మరియు సమస్యలకు సంబంధించిన 109 దరఖాస్తులను స్వీకరించారు. పెన్షన్, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు,, సంబందిత శాఖలకు సంబంధించి దరకాస్తులను స్వీకరించారు.పజల నుండి అందిన వినతులను స్వీకరించి, వాటిని సంబందిత శాఖలకు పంపిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ ఉంచకుండా పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని, శాఖ ల వారిగా పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి సోమవారము ప్రతి మండలం ఏం పి డి ఓ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, మండలాల లో ఉండే ప్రజలు ప్రతి సోమవారం మండలాల్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని' మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి, జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ స్వర్ణ లత, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా లో భూముల రీ సర్వే పనుల పురోగతిపై తహసిల్దారులతో సమక్ష సమావేశం నిర్వహించిన

### వికారాబాద్ జిల్లా కలెక్టర్, దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం జిల్లాలో చేపడుతున్న రీ సర్వే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాల వారీగా రీ సర్వే ప్రక్రియ, భూ రికార్డుల పరిశీలన, సర్వే పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.రీ సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, రైతులు మరియు భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తహసీల్దార్లు తమ మండలాల పరిధిలో రీ సర్వే పనుల ప్రస్తుత స్థితిగతులను, పెండింగ్ అంశాలను కలెక్టర్‌కు వివరించారు. సర్వే ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటిస్తూ భూ రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామ సభలు నిర్వహించి రీ సర్వే పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటా చారి, డి ఆర్ ఓ స్వర్ణ లత, ఆర్ డి ఓ వాసు చంద్ర,డిప్యూటీ కలెక్టర్ పూజ ,ఏ డి సర్వే ల్యాండ్ మధుసూదన్,అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణికి ఐదు దరఖాస్తులు

### రెవెన్యూ భూముల సమస్యలపై వచ్చిన దరఖాస్తులు

**నీలగిరి వార్త**

మిర్యాలగూడ మండలంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఐదు దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులన్నీ రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలపై వచ్చినవిగా అధికారులు తెలిపారు.ప్రజల నుంచి స్వీకరించిన ఐదు దరఖాస్తులను పరిష్కరించేందుకు తహసీల్దార్‌కు అందజేసినట్లు శేషగిరి శర్మ, ఎంపీడీవో ఓ నోడల్ అధికారి తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే దరఖాస్తుల పరిష్కార వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు హాజరు ప్రజావాణి కార్యక్రమంలో పి. శ్రీనివాస్ తహసీల్దార్, శ్రీజ రెడ్డి మున్సిపల్ కమిషనర్, ఎం. రమేష్ ఎంపీఓ, రుశేంద్రమణి అగ్రికల్చర్ ఆఫీసర్, స్వప్న వెటర్నరీ అధికారి, ధర్మానాయక్ ఎంఈఓ, డాక్టర్ మోహిద్ మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే అంగన్వాడీ సూపర్‌వైజర్లు సావిత్రి, సాయిరాములు, తరుణ్ కుమార్, ఎస్‌కే వసీం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ వార్డెన్లు, సైదయ్య సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్, నాగులు హౌసింగ్ ఏఈ, మణిదీప్, సుస్మిత ఏఈలు ఆర్‌డబ్ల్యూఎస్, ప్రభాకర్ ఏఈ ఇరిగేషన్, అమర్ సింగ్ ఏఈ ఎలక్ట్రిసిటీ, నాగరాజు బీట్ ఆఫీసర్, నిజాముద్దీన్ ఏపీఎం తదితర మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.